నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

మంగళవారం 4 జూలై 2023
TUESDAY, JULY 4, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12

## రాష్ట్ర సంక్షేమం దేశానికే ఆదర్శం

- రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి
- పాక్‌పట్లలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మండిపాటు
- పాల్గొన్న నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డి

.. వివరాలు 8లో



సోన్ : పాక్‌పట్లలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీని ప్రారంభిస్తున్న మంత్రి అల్లోల

## ట్రిపుల్ ఐటీ ప్రవేశాల జాబితా విడుదల

- 1,404 మంది విద్యార్థుల ఎంపిక
- 67 శాతం బాలికలు.. 33 శాతం బాలురు..
- అత్యధికంగా సిద్దిపేట, అత్యల్పంగా జోగులాంబ గద్వాల్

..2లో



బాసర ట్రిపుల్ ఐటీ ప్రవేశాల జాబితాను విడుదల చేస్తున్న వీసీ, డైరెక్టర్

## ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అమలుచేయాలి

..8లో

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

# దళిత వసంతం

### రెండో విడుత 'దళితబంధు' అమలుకు సర్కారు సన్నద్ధం

- లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక అధికారుల నియామకం
- ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 1,100 మందికి వర్తింపు
- నిర్మల్ జిల్లావ్యాప్తంగా 2,750 మందికి ప్రయోజనం
- రూ.275 కోట్లు వెచ్చించనున్న రాష్ట్ర ప్రభుత్వం
- తొలి విడుతలో 261 మందికి అందిన పథకం

-2లో..

**అణగారిన వర్గాల్లో** అత్యున్నత జీవన ప్రమాణాలు పెంపొందించడానికి.. దళిత కుటుంబాలు సమాజంలో సగౌరవంగా బతకడానికి.. దశాబ్దాలుగా దారిద్ర్యంలో మగ్గుతున్న వారి జీవితాల్లో వెలుగులు ప్రసరింపజేయడానికి సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రవేశపెట్టి దిగ్విజయంగా అమలు చేస్తున్నారు. 'ధ్యేయంపై నిలువెల్ల అంకిత భావం కలిగిన వ్యక్తులే సమాజాన్ని ముందుకు నడిపిస్తారు' అన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చూపించిన దారిలో పాలన సాగిస్తూ అర్హత గల ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు అందిస్తున్నారు. ఇప్పటికే మొదటి విడుతగా నిర్మల్ జిల్లావ్యాప్తంగా ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు 100 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాన్ని అమలు చేశారు. లబ్ధిదారులు హార్వెస్టర్లు, జేసీబీలు, ఎరువుల, కిరాణా దుకాణాలు, ఆయిల్ మిల్, ఫొటో, వీడియోగ్రఫీ షాప్స్ పెట్టుకొని ఆర్థిక ప్రయోజనం పొందుతున్నారు. తాజాగా రెండో విడుత అమలుకు సర్కారు సిద్ధమైంది. ఈసారి నియోజకవర్గానికి 1,100 మందికి అమలు చేయాలని సర్కారు సంకల్పించింది. జిల్లావ్యాప్తంగా 2,750 మందికి ప్రయోజనం చేకూరనుండగా.. రూ. 275 కోట్లు వెచ్చించింది.

*- నిర్మల్, జూలై 3(నమస్తే తెలంగాణ)*




# పరీక్షలు ఫ్రీ

.. మధ్యపేజీలో

### రిమ్స్‌లో రేడియాలజీ ల్యాబ్ రెడీ

- 134 రకాల వైద్య పరీక్షలు ఉచితం
- నిరుపేదలకు వేలాది రూపాయలు ఆదా
- రూ.70 లక్షలతో యంత్రాల కొనుగోలు



అల్ట్రాసౌండ్ యంత్రం

**ప్రమాదం జరిగినపుడు,** జారి పడినపుడు ఎముకలు విరిగినా.. గుండె సంబంధిత వ్యాధులు వచ్చినా.. గర్భిణుల్లో బిడ్డ ఎదుగుదల, ప్రసవ సమయంలో ఇబ్బందులు రాకుండా.. వృద్ధాప్యంలో మొకాళ్ల నొప్పులు వచ్చినపుడు సహజంగానే ప్రైవేట్ హాస్పిటల్స్‌కు పరుగులు పెడుతాం. వేలాది రూపాయలు ఖర్చు చేసి పరీక్షలు చేయించుకుంటాం. కానీ.. ఈ పరీక్షలన్నింటినీ ఉచితంగా చేయడానికి ఆదిలాబాద్‌లోని రిమ్స్‌లో రేడియాలజీ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. రూ.70 లక్షలతో అధునాతన పరికరాలను సమకూర్చారు. ఇందులో ఈసీజీ, టూ డీ ఈకో, మమ్మోగ్రఫీ, ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ యంత్రాల ద్వారా పరీక్షలు నిర్వహిస్తారు. అనంతరం వైద్యులు టెస్టులను చూసి చికిత్స అందిస్తారు. నిరుపేదలకు వేలాది రూపాయలు ఆదాకానుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**- ఆదిలాబాద్, జూలై 3(నమస్తే తెలంగాణ)**



ఈకో మిషన్

# వంటింట్లో ధరల మంట

### ఆకాశాన్నంటిన కూరగాయల రేట్లు

- బెంబేలెత్తిస్తున్న టమాట, మిర్చి, కొత్తిమీర
- వర్షాభావ పరిస్థితులే కారణమంటున్న వ్యాపారులు

.. వివరాలు 2లో



**వంటింట్లో కూరగాయల** ధరలు మంట పుట్టిస్తున్నాయి. టమాట, మిర్చి, కొత్తిమీరతోపాటు మిగతా వాటి ధరలు ఆకాశాన్నంటడంతో సామాన్యుల నుంచి మధ్య తరగతి ప్రజల వరకు బెంబేలెత్తిపోతున్నారు. కిలోల కొద్ది కొనేవారు అర కిలోతోనే సరిపెట్టుకోవాల్సి వస్తున్నదని పేర్కొంటున్నారు. ప్రధానంగా మూడు నెలల క్రితం కురిసిన అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతినడంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు వాపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకుంటున్నామని తెలుపుతున్నారు. కూరగాయలకు తోడు చికెన్ ధరలు కూడా పెరగడం కొసమెరుపు. *- సోన్, జూలై 3*